

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం 18 జూలై 2024 పేజీలు 8


## పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో...
# ఉప ఎన్నిక తథ్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ మారడం అన్యాయం
- గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యం కోల్పోవద్దు
- కాంగ్రెస్ హమీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సే...
- బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుని సత్తా చాటుతాం
- త్వరలోనే విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

– మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు





రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సుప్రీం కోర్టును త్వరలో ఆశ్రయించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై డిస్ క్వాలిఫై ఆర్డర్ తీసుకువచ్చి ఉప ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుని సత్తా చాటుతామన్నారు. ఇన్నాళ్లూ అభివృద్ధి కోసం పనిచేసి, వాస్తవానికి కార్యకర్తలను పట్టించుకోలేదని ఇక నుంచి ఆ పొరపాటు జరగదని ఆయన అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ శాసనమండలి చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి లతో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనపుడు కూడా పిడికెడు మందితో ఉద్యమించామని, గతంలో తెలంగాణ రాకుండా టీఆర్ఎస్ ను కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు తీసుకున్నారని అన్నారు.

వివరాలు 2లో

## తూప్రాన్‌లో రెండు వారాలైన...
# ప్రజావాణికి బ్యానర్ కరువు

- తూప్రాన్ తాసిల్దార్ కార్యాలయంలో కనిపించిన ప్రజావాణి బ్యానర్
- ఎమ్మార్వో ఆఫీసులో మొక్కుబడి మారిన ప్రజావాణి ఆఫీస్ ల వద్ద కనిపించని ప్రజావాణి బ్యానర్లు




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ప్రతి సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమం ప్రతి మండల తాసిల్దార్ కార్యాలయంలో మరియు ఆర్డీవో కార్యాలయంలో గత రెండు వారాల నుండి నిర్వహించడం జరుగుతుంది, ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన తెలుసుకోవలసిన ఆర్జీలు సేకరించి తక్షణమే పరిష్కార మార్గాలను చూపడానికి ప్రజావాణి కానీ తూప్రాన్ రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి బోర్డ్ పెట్టకపోవడంతో ప్రజావాణి నిర్వహిస్తున్నారా లేదా అని సందేహం ప్రజలలో వినిపిస్తుంది తక్షణమే ప్రజావాణి బోర్డు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కారాల చూపించినందుకు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా బ్యానర్ వేయాలని గ్రామీణ రైతులు కోరుతున్నారు, కొందరు అధికారులు మాత్రం ఫీల్డ్ వర్క్ అంటూ ప్రతిరోజు తిరుగుతూ ఉంటున్నారు కానీ ఆఫీసుకు అందుబాటులో లేకుండా ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన రైతులకు అందుబాటులో లేకపోవడం ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎప్పుడొస్తాడో ఎప్పుడు పోతాడుప్పుడు తెలియని పరిస్థితి, గ్రామీణ ప్రాంతాలకు రైతులు ప్రజావాణి కి ఫ్లెక్సీ బోర్డులో ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలకు తెలియడం లేదు ప్రతి ఒక్కరు ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి.



రామచంద్రపురం పట్టణంలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావును ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకుడు అబ్దుల్ గఫార్ అబ్బు ఖాన్ తదితర నాయకులు

: రామచంద్రపురం మేజర్ న్యూస్

## విద్యుత్ చైర్మన్ మార్చే వరకు...
# కరెంటు సమస్యలు జటిలం

- మొదటి నుంచి ట్రాన్స్కో సమస్యల మయం.
- ఈనెల 18న రైతుల రుణమాఫీ రైతుల కన్నుల్లో ఆనంద భాష్పాలు.
- 10 సంవత్సరాల్లో బి ఆర్ఎస్ ఏం చేసింది రైతు ఆత్మహత్యలకు కారణమైంది.
- టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్



వివరాలు 5లో

సూర్య
గురువారం 18
జూలై 2024

## పార్టీ మారిన ఎమెల్యేల నియోజకవర్గాల్లో...

# ఉప ఎన్నిక తథ్యం

*మొదటిపేజీ తరువాయి...*

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం అన్యాయం చేసిందని, పార్టీ అధికారంలో లేనపుడు కష్టాలు వస్తాయని, తట్టుకోలేక పారిపోవటం బావ్యం కాదని అన్నారు. పటాన్ చెరుకు నిధుల వరద పారించాం, ఏం తక్కువ చేశామన్నారు. గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యం మాత్రం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ మూడుసార్లు అవకాశం ఇచ్చి గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించినప్పటికీ పార్టీ మారడానికి ఎలా మనసు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ జీవోలు ఒకరకంగా ఉన్నాయని, చేసేది మరోలా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు చెబుతూ రైతులకు కోతలు విదిస్తున్నారని ఎద్దేవా చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేను, కార్పోరేటర్లను, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరినీ గెలుపించుకునే బాధ్యత నాదని హామీని ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రజా సంక్షేమం చూశాం, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఆరు గ్యారంటీలు పెట్టిన కాంగ్రెస్ ఏ గ్యారంటీని సరిగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సేనన్నారు. కాంగ్రెస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందని, మరో ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిప్పికొట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాటం చేస్తామని, పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను డిస్ క్వాలిఫై చేస్తామన్నారు. మళ్లీ ఉప ఎన్నికలు తథ్యమని అన్నారు. వారం, పదిరోజులలో విస్తృత స్థాయిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.రాములు గౌడ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లెపల్లి సోమిరెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీధర్ చారి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగద్గురువులు డా: చంద్రశేఖరశివాచార్య స్వామి వారి కార్యక్రమంలో గరికపాటి నరసింహారావు ప్రవచనం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శివ పంచాక్షరి మంత్రం సర్వ శ్రేయస్కరం.... శివ పంచాక్షరి కోటి జప యజ్ఞము మరియు సామూహిక ఇష్ట లింగార్చన మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు ఉదయము శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున సాంఘిక ఇష్ట లింగార్చన మరియు పాదపూజ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం మహా సహస్ర అవధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు గారి ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రము సర్వ శ్రేష్కరమని వారు వాక్యానించారు. మహాత్మా బసవేశ్వరుడు మానవతా వాది అని అందరిని భక్తి మార్గంలో నడిపిన మహనీయుడని వారి అడుగుజాడలో వీరశైవ సమాజం చౌకి మఠం సమాజం వారు ఇలాంటి ఆధ్యాత్మికమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరం అని సమాజం వారిని అభినందించారు. ప్రవచనంలో పాల్గొన్న గరికపాటి నరసింహారావు గారికి కాశి జగద్గురువులు బసవేశ్వరుడి జ్ఞాపికను అందజేసి మంగళ ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు మహిళా గౌరవ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులు భక్త మహాశయులు పాల్గొన్నారు.

## మై ఆటో ఈజ్ సేఫ్ ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్స్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; బీ.డీ.ఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఆటోలకు బుధవారం రోజున బానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.స్వామి గౌడ్ మై ఆటో ఈజ్ సేఫ్ క్యూఆర్ కోడ్ తో కలిగిన స్టిక్కర్లను ఆటో డ్రైవర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భానూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణించే వారు.ముఖ్యంగా మహిళలు మరియు కళాశాలలకు వెళ్లే విద్యార్థునుల కోసమే ఆటోలో సురక్షితంగా ప్రయాణించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని..అలాగే ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ పోలీసులు అందించిన క్యూఆర్ కోడ్ తో కూడిన స్టిక్కర్ ను డ్రైవర్



వెనుక సీటు భాగంలో అంటించుకోవాలని బీ.డీ.ఎల్ భానూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.స్వామి గౌడ్ ఆటో డ్రైవర్లకు సూచించారు..


## బందారంలో దొంగల బీభత్సం



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బందారం గ్రామంలో మంగళవారం రాత్రి ఒక ఇంట్లో దొంగలు బీభత్సం సృష్టించారు పూర్తి వివరాలు గ్రామానికి చెందిన పాలడుగు చిలుక రెడ్డి 20 రోజుల క్రితం ఇంటికి తాళం వేసి తన కొడుకు హైదరాబాదులో నివాసం ఉంటున్న చంద్రశేఖర్ రెడ్డి ఇంటికి వెళ్లడంతో ఈ సంఘటన జరిగినట్లు వారు తెలిపారు మంగళవారం అర్ధరాత్రి ఇల్లుకు తాళం వేసి ఉండడంతో దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువాను సైతం పగలగొట్టి అందులో ఉన్న రెండు తులాల బంగారం 25వేల నగదు దొంగ నించి నట్లు చిలుక రెడ్డి తెలిపారు ఈ విషయాన్ని పక్కనే ఉన్న రాజిరెడ్డి అనే వ్యక్తి ఇల్లు తాళం పగలకొట్టినట్లు గమనించి యజమాని తల్లి సత్యవ్వ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడే సరికి బీరువా పగులగొట్టి అందులో ఉన్న దుస్తులు మొత్తం చిందర బొందరగా పడి ఉండడంతో వెంటనే వారికి సమాచారం అందించారు వారు హైదరాబాద్ నుండి వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో త్రీటౌన్ ఎస్ ఐ విజయ భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పత్తి పొలంలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న రైతుపై కేసు నమోదు

**గంజాయి మొక్కలు సాగు చేసినట్టు తెలిస్తే కేసులు నమోదు చేస్తాం**
**జోగిపేట సీఐ అనిల్ కుమార్**



పుల్కల్ మెజర్ న్యూస్; పత్తి పంటలో గంజాయి మొక్కలను పెంచుతున్న రైతుపై కేసు చేసి అదుపులో తీసుకున్న సంఘటన పుల్కల్ మండలంలో చోటు చేసుకుంది ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపిన ప్రకారం పుల్కల్ మండలం మంతుర్ గ్రామానికి చెందిన దూదేకుల షమ్ము అనే రైతు పట్టా భూమిని అదే గ్రామానికి చెందిన దండు ఇనాయత్ అలీ అనే రైతు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేస్తున్నాడు అంతర్పంటగా గంజాయి మొక్కలు సైతం సాగు చేస్తున్నాడు విషయం తెలుసుకున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ పత్తి చేను వద్దకు వెళ్లి పత్తి పంటలో పెంచుతున్న 45 గంజాయి మొక్కలను గుర్తించి వాటిని ధ్వంసం చేసినారు తెలియకుండా రైతులు పంటలలో ఇలాంటి గంజాయి మొక్కలు పెంచుతున్నట్టు తెలిస్తే కేసులు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు గంజాయి మొక్కలను పెంచుతున్న ఇనాయత్ అలీపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పటేల్ క్రాంతి కుమార్ తెలిపారు.

## గుమ్మడిదలలో ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదలలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఏకలవ్యుణి జయంతిని పురస్కరించుకొని ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. నిరుపేదలైన ఎరుక కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎరుకల సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి సంఘం అధ్యక్షుడు బి.వినోద్ , ఉపాధ్యక్షుడు కుతాడి విరేశం, సభ్యులు బి.సుధ, కె.మైసయ్య, కుతాడి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో కులమతాలకతీతంగా ఘనంగా మొహరం పండగ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు మొహరం పండుగ సందర్భంగా పిట్టలకేరి లోని మసీదు నుండి ప్రారంభమై కోహీర్ గౌన్ మరియు గాంధీ చౌక్ మీదుగా పీర్లను ఊరేగింపుగా నిర్వహించారు. మొహరం పండుగ కులమతాలకతీతంగా హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సదాశివపేట పట్టణ పీర్లు తొగరపల్లి పీర్లు ప్రతి సంవత్సరం సదాశివపేటలో ఊరేగింపు నిర్వహిస్తామని, ఈ జాతరలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పీర్ల ఆశీర్వాదం తీసుకొని మొక్కులు చెల్లించుకుంటారన్నారు.

# జికా వైరస్‌పై అవగాహన గర్భధారణ సమయంలో చాలా అవసరం: ఫెర్నాండెజ్ హాస్పిటల్

- భారత్లో ఇటీవల జికా కేసులు బయటపడ్డాయని హెచ్చరించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ
- జికా వైరస్ నిర్ధారణ కోసం అర్.టి.- పి.సి.అర్. టెస్ట్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఈ మధ్య కాలంలో జికా వైరస్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయనీ , ఈ నేపథ్యంలో భారత్లో కూడా ఇటీవల జికా కేసులు బయటపడ్డాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు ఒక సూచనను జారీ చేసింది. ఇది కేరళ, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలను ప్రభావితం చేసిందని అందులో పేర్కొంది. సాధారణంగా జికా వైరస్ సోకిన చాలా మంది వ్యక్తులు ఆ లక్షణాలను ప్రదర్శించరు. కానీ అవి బయటపడ్డప్పుడు దద్దుర్లు, జ్వరం, కండరాలు-కీళ్ల నొప్పులు, కండ్లకలక (ఎరువు కళ్ళు) వంటి లక్షణాలను ప్రదర్శిస్తాయన్నారు ఫెర్నాండెజ్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ ... డాక్టర్ తారకేశ్వరి ఆమె మాట్లాడుతూ ఈ లక్షణాలు సాధారణంగా వ్యాధికారక దోమ కుట్టిన 3-14 రోజుల తర్వాత కనిపిస్తాయనీ, జికా వైరస్ ప్రధానంగా వ్యాధికారక ఆడ ఏడెస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందన్నారు . ఇది గర్భధారణ సమయంలో లేదా ప్రసవ సమయంలో తల్లి నుండి పిండానికి కూడా వ్యాపిస్తుంది. ఈ వైరస్ తల్లి పాలలో ఉన్నట్లు కనుగొనబడినప్పటికీ, తల్లి పాలివ్వడం ద్వారా ప్రసారం అవుతుందని ఇంకా ధృవీకరించ బడలేదన్నారు. అంతేకాకుండా జికా లైంగిక సంపర్కం ద్వారా కూడా వ్యాపిస్తుంది. ఈ జికా వైరస్ లక్షణాలు కనిపించిన ఏడు రోజులలోపు రక్తం యొక్క - అర్.- పి.సి.అర్ పరీక్ష నిర్వహించడం వలన జికా వైరస్ను నిర్ధారించడంలో సహాయప డుతుంది. లాలాజలం, మూత్రం, అమ్నియోటిక్ ద్రవం వంటి ఇతర శరీర ద్రవాలలో కూడా వైరస్ ఉనికిని గుర్తించవచ్చన్నారు. గర్భధారణ సమయంలో జికా వైరస్ సంక్రమంఇంచడం వలన శిశువులో తీవ్రమైన దుష్ఫలితాలకు కారణమైతుంది. దీనిని పుట్టుకతో వచ్చిన జికా సిండ్రోమ్ (కాంజెనిటల్ జికా సిండ్రోమ్) అంటారు. మైక్రోసెఫాలీ (చిన్న తల పరిమాణం), బ్రెయిన్ కాల్సిఫికేషన్లు, అవయవాల సంకోచాలు, పెరిగిన కండరాల స్థాయి, కంటి సమస్యలు, వినికిడి లోపం వంటి పలు అనారోగ్యాలకు దారితీసఉంది. ముఖ్యంగా గర్భం దాల్చిన తొలి వారాల్లో ఇన్ఫెక్షన్ సోకితే ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో జికా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా 2016లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ () ఆధ్వర్యంలో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని సైతం ప్రకటించింది ప్రకటించింది. ఈ నేపథ్యంలో..జికా వైరస్ ఇన్ఫెక్షన్ సంబంధించి గర్భిణీ స్త్రీలను పరీక్షించడం, పాజిటివ్ వచ్చిన తల్లులలో పిండాల పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తారకేశ్వరి ఆసుపత్రులకు సూచించారు. జికా వైరస్ను నివారించడంలో భాగంగా సామాజికంగానే కాకుండా వ్యక్తిగతంగానూ ప్రత్యేక చర్యలు తీసుకుని దోమల కాటు నుండి సంరక్షించుకోవాలని తెలిపారు. కమ్యూనిటీల్లో నీటి కంటైనర్లను మూసి ఉంచడం, సురక్షితమైన నీటి నాణ్యతను నిర్ధారించడం, అపరిశుభ్ర వ్యర్థాలను పారవేయడం, పరిశుభ్రతపైన అవగాహన కల్పిస్తూ కమ్యూనిటీల పరిశుభ్రతకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ప్రధానమని డాక్టర్ తారకేశ్వరి పేర్కొన్నారు. శరీరాన్ని కప్పి ఉంచేలా దుస్తులను ధరించడం, పెర్మెత్రిన్-పూతతో కూడిన వలలను ఉపయోగించడంతో పాటు గర్భధారణ సమయంలో సురక్షితమైన డి. ఈ. ఈ.టి వంటి దోమల నివారకాలను వినియోగించడం తప్పనిసరి అని వివరించారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలి

- కాంగ్రెస్ నాయకులు బంటారం ఐశ్వర్యమల్లేష్‌గౌడ్ సొంత నిధులతో చేగూర్ జడ్‌పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులు, టై, బెల్ట్, ఐడి కార్డుల పంపిణీ
- ముఖ్య అతిథిగా హాజరై మల్లేష్ దంపతుల సత్కార కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్





నందిగామ, మేజర్‌న్యూస్: విద్యార్థులంతా చిన్నతనం నుండే క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉమ్మడి కొత్తూర్, నందిగామ మండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, టై, బెల్ట్, గుర్తింపు కార్డులను సమకూర్చిన ఐశ్వర్య మల్లేష్‌గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని పాలక ప్రభుత్వాలతో పాటు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విరివిగా ముందుకు రావాలని మాజీ ఎంపిపి పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్‌కాంగ్రెస్ నాయకులు బంటారం ఐశ్వర్యమల్లేష్‌గౌడ్ దంపతులు తమ సొంత నిధులతో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, ఐడి కార్డుతో పాటు టై, బెల్ట్‌లను సమకూర్చారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దాత ఐశ్వర్యమల్లేష్‌గౌడ్‌తో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీచేశారు. ఈసందర్భంగా ఐశ్వర్యమల్లేష్‌గౌడ్‌లను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేగూర్ గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు, నాయకులు పబ్బే రవితేజ , కావలి మధుయాదవ్ , యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ , పబ్బే నరేందర్ , అన్నారం నర్సింహ్మ, ఎల్లికట్టె రాజు, శ్రీనివాస్, లెంకపోతుల నర్సింహ్మ, కుమార్ గౌడ్ , వెంకట్ స్వామి, ప్రణవ్, ఖరీం, బంటారం శ్రీకాంత్ గౌడ్, గరిగే శ్రీకాంత్ గౌడ్, గిరి, రఘు గౌడ్ , కొత్తూరు రాజు, దొర కృష్ణ , నర్సింగ్ రావు, పబ్బే చంటి , పబ్బే నరేందర్ , నరేష్ , ప్రశాంత్ గౌడ్ , వెంకట్ చారి, నరేష్, కిరణ్ గౌడ్, మహేష్ గౌడ్, శివ గౌడ్ , కుమార్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక స్థలాన్ని పార్కుకు కేటాయించాలి



గండిపేట్, మేజర్‌న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ విఘ్నేశ్వర కాలనీకి సంబంధించిన 17 గుంటల గవర్నమెంట్ స్థలం ఒక కమ్యూనిటీకి గ్రేవ్ యార్డుకు 2016 లో కలెక్టర్ అనుమతి ఇచ్చినట్లుగా తెలుపుతున్నారు. కానీ ఎటువంటి ఆదేశాలు లేవని విఘ్నేశ్వర్ నగర్ కాలనీతో పాటు స్థానికంగా ఉన్న ఐదు కాలనీవాసులు అందరూ కలిసి రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేషన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. సోమవారం విఘ్నేశ్వర కాలనీ వాసులతో కలిసి తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీజేఎంసీ బీజేపీ నాయకులు, బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్రను కలిసి వివాదస్పదమైన సర్వే నెంబర్ 86 లో గల 17 గుంటల ప్రభుత్వ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలకు వినియోగించుకునేలా పార్కును ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులకు అండగా ఉంటామని చె ప్పి భరోసా ఇచ్చారు. బీజేఎంసీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఓ వర్గానికి కొమ్ము కాయడం దారుణమని అన్నారు. ప్రజల మధ్య విధ్వేశాలు రెచ్చగొట్టేలా వ్యవహరించవద్దన్నారు. ఇప్పటికైనా వారి వ్యవహార శైలీ మార్చుకొని ప్రజలకు మేలు చేసే పనులు చపట్టాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేఎంసీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్, మహాలింగంగౌడ్, పీఎస్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్‌యాదవ్, గోపి, ప్రశాంత్‌నాయక్, కే.నరసింహ, గణేష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెమిడియం లైఫ్‌కేర్ లిమిటెడ్. బోర్డు రూ. స్పెషాలిటీ కెమికల్ కంపెనీ 1000 కోట్లకు కొనుగోలు

REMEDIUM LIFECARE

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏ.పి.ఐ ఇంటర్మీడియట్లు కే.ఎస్.ఎం లు మరియు సి.అర్.ఎం లు మరియు ఏ .పి.ఐ ట్రేడింగ్కు అవసరమైన అనేక ఇతర ముడి పదార్థాల ట్రేడింగ్లో నిమగ్నమై ఉన్న రెమిడియం లైఫ్కేర్ లిమిటెడ్ తన బోర్డు 08 ఆగస్టు 2024న అన్లిస్టెడ్ కంపెనీ కొనుగోలును పరిగణనలోకి తీసుకుంటుందని ప్రకటించింది. ప్రపంచ పాదముద్రతో ప్రత్యేక రసాయనాల విభాగంలో. కొనుగోలు అనేది స్టాక్ స్వాప్ మరియు ఐచ్ఛికంగా కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా అమలు చేయబడుతుంది, ఫలితంగా 100% కొనుగోలు జరుగుతుంది. వాల్యుయేషన్ పారామితులపై ఒప్పందం మరియు లక్ష్య సంస్థ యొక్క ఆర్థిక మరియు చట్టపరమైన ఫార్మాలిటీలపై తగిన శ్రద్ధను పూర్తి చేసిన తర్వాత కొనుగోలు విలువ దాదావు 1000 కోట్లుగా అంచనా వేయబడిందన్నారు. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని స్వతంత్ర ఆర్థిక ఫలితాలను కూడా బోర్డు పరిగణించి, ఆమోదిస్తుందనీ తెలిపారు. అంతకుముందు, రూ. వరకు నిధులను సేకరించేందుకు క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్మెంట్ క్యూ ఐ.పి ద్వారా నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపింది.

# శ్రీ వివేకానంద నగర్ అధ్యక్షునిగా బొల్లు శ్రీను నామినేషన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలు సుమారు 7 సంవత్సరాల ఎన్నికలు వాయిదా పడుతుండటంతో ఇప్పుడు మళ్లీ 2024లో ఎన్నికలు జరగడంతో ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా బుధవారం బొల్లు శ్రీనివాస్ తన ప్రత్యర్థులతో కలిసి నామినేషన్ దాఖలు చేసారు. ఆయనకు మద్దతుగా మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాస్, కాలనీ సభ్యులు గుత్తికొండ రామకృష్ణ, శేషారావు, రోశయ్య, ప్రసన్నాంజనేయులు, అశోక్, గాంధీ అధిక సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గాజుల అంజయ్యకు ఘన సన్మానం

## సన్మానించిన కార్పొరేటర్ సున్నం రాజ మోహన్



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని భాగ్యనగర ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీ చైర్మన్ గా నియమితులైన గాజుల అంజయ్యను పలువురు ఘనంగా సన్మానించారు. బుధవారంనాడు గాజుల అంజయ్యను కలసిన పురాణ ఫుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ మోహన్, ఇతర నాయకులు అభిషేక్ రాజ్ సక్సేన, శ్రీనివాస్ గౌడ్ రాజు దినేష్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు గాజుల అంజయ్యను ఘనంగా సన్మానించారు.

# తప్పిపోయిన బాలుడు క్షేమం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజుల క్రితం తప్పిపోయిన బాలుడు ఎట్టకేలకు తల్లిదండ్రుల వద్దకు చేరాడు. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తీలో నివసించే అనూషయ, సురేందర్ జేనా కుమారుడు గోపాల్ జెనా (14) ఈనెల 15వ తేదీ సోమవారం ట్యూషన్ కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు.కాగా బాలుడు గోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ట్యూషన్ కు వెళ్లే క్రమంలో కుక్కల కూతలు విని భయాందోళనకు గురైనట్లు పేర్కొన్నాడు.దీంతో ఇంటికి వెళ్లాల్సిన దారిని మరిచిపోయి మరో చోటకు నడుచుకుంటూ వెళ్లినట్లు తెలిపాడు.తీరా జీడిమెట్ల పారిశ్రామిక వాడకు చేరుకున్నాడు. అక్కడే ఓ కిరాణా షాపు ముందు రాత్రి పడుకొని ఉన్నట్లు తెలిపాడు. మరుసటి రోజు ఉదయం ఓ వ్యక్తి వద్ద సెల్ ఫోన్ అడిగి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు.దీంతో తల్లిదండ్రులు శ్రీ వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ ఉదయ భాస్కర్ రెడ్డి లతో కలిసి జీడిమెట్లకు వెళ్లి బాలుడిని క్షేమంగా ఇంటికి తీసుకువచ్చారు స్థానిక పోలీస్ స్టేషన్లో గోపాల్ జెన తిరిగి వచ్చినట్లు సమాచారం తెలిపారు.బాలుడు లభించడంతో తల్లిదండ్రులు ఇద్దరు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వైభవంగా తొలి ఏకాదశి పూజలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : తొలి ఏకాదశి పురస్కరించుకొని బుధవారం పెద్ద శంకరం పేటలోని విఠలేశ్వర స్వామి దేవాలయం... వెంకటేశ్వర స్వామి దేవాలయనీ.. తదితర ఆలయాలలో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..విట్టలేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రొచ్చారులతో రుక్మిణి విఠలేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో జలాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆయా దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తొలి ఏకాదశి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం పలు ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరి తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, భవాని శంకర్ ఆలయాలు ప్రత్యేక పూజలతో హోరెత్తిపోయాయి. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలువురు మహిళలు ఉపవాస దీక్షలను చేపట్టి కుటుంబ సభ్యులతో కలసి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రొపెసర్ కారం పూడి శుభాష్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కొత్త కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక వాస్తవ్యులు మాజీ ప్రొఫెసర్ కారంపూడి సుభాష్ మంగళవారం రోజున హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు.బుధవారం రోజున వారి పార్థివ దేహాన్ని వారి స్వగ్రామం దుబ్బాకకు తెచ్చారు. మృత దేహానికి వారింట్లో పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కొత్త కొత్త ప్రభాకర్ రెడ్డి. అనంతరం వారి కొడుకుతో మాట్లాడారు. వారి మరణం దుబ్బాక ప్రాంతానికి తీరని లోటు అని కొనియాడారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చేకూ ర్చాలని భగవంతుణ్ణి కోరుకున్నారు ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి దుబ్బాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు బోడ శ్రీనివాస్ మున్సిపల్ కౌన్సిలర్ ఆస యాయగిరి బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి గుడవెల్లి ఎల్లారెడ్డి దుబ్బాక పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఫ్లెక్సీ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



తూప్రాన్ =మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని నర్సాపూర్ క్రాస్ రోడ్డు వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన నిస్సి క్రియేషన్స్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును బుదవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మిషన్ ను ఆన్ చేసి మొదటి డిజిటల్ ఫ్లెక్సీ బ్యానర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో అధునాతన పరికరాలతో నెంబర్ వన్ డిజిటల్ ఫ్లెక్సీ షాపు ఏర్పాటుకావడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ ప్రాంతం ప్రజలకు, ఫ్లెక్సీ బ్యానర్ల వాడకం దారులకు సరసమైన ధరలకు నాణ్యమైన బ్యానర్లు తయారు చేసి ఇవ్వడం ద్వారా వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని ఆయన షాపు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ జ్యోతి కృష్ణ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొడిపాక నారాయణ గుప్తా, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లెల్లో రవీంద్ర గుప్తా, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీ షాపు నిర్వాహకులు నామాల సాయికిరణ్,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన బొల్లారం బీఆర్ఎస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రిని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు వి.వేణు పాల్ రెడ్డి, సతీష్, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రత్నం, పుండరీకం, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఘనంగా మొహరం వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:అమరుల త్యాగాల ఫలితంగా మొహరం పండుగను ముస్లిం సోదరులు కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో హిందూ ముస్లిం సోదరులు కులమతాలకు అతీతంగా మొహరం పండుగను గాంధీనగర్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పలు వీధుల్లో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి సవారి నిర్వహించారు. పీర్ల ఎదుట డప్పు చప్పుళ్లతో ఆడి పాడి అసైదుల హోరతి భక్తులను ఆకట్టుకుంది. కాగా భక్తులు దారి పొడవునా నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యుత్ చైర్మన్ మార్చే వరకు కరెంటు సమస్యలు జటిలం

మొదటి నుంచి ట్రాన్స్కో సమస్యల మయం.
ఈనెల 18న రైతుల రుణమాఫీ రైతుల కన్నుల్లో ఆనంద భాష్పాలు.
10 సంవత్సరాల్లో బి ఆర్ఎస్ ఏం చేసింది రైతు ఆత్మహత్యలకు కారణమైంది.
టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్



రామయంపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో గృహజ్యోతి ఉచిత కరెంటు పథకం. ద్వారా లబ్ధిదారులకు జీరో బిల్లు అందరికీ అందకపోవడం చాలామందికి బిల్లులు అధికంగా. రావడం గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తులు చేసుకున్న ట్రాన్స్కో అధికారులు మాత్రం టెక్నికల్ సమస్యలు ఏర్పడుతున్నాయని అంటున్నారనీ యధావిధిగా బిల్లులు కట్టాలని అనడం పట్ల లబ్ధిదారులు చాలామంది తమకు ఎందుకు వర్తించడం లేదని ప్రశ్నించడం. జరిగింది .దీనిపై రాష్ట్రం కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఒక ప్రకటన లో మాట్లాడుతూ. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా ట్రాన్స్కో లో అనేక టెక్నికల్ సమస్యలు ఉన్నాయని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గృహజ్యోతి పథకాన్ని ప్రజలందరికీ వర్తింపచేయాలని. జీరో బిల్ దరఖాస్తులు తీసుకొని చాలామందికి వర్తింప చేయడం జరిగిందన్నారు కొందరికి రాకపోవడం పట్ల ఇప్పటికి కూడా ఈ సమస్య తీరకపోవడానికి కారణం ఉన్న టెక్నికల్సమస్యలను సరి చేసేందుకు ఏకంగా చైర్మన్ ను మార్చాలని. మార్చడానికి సమయం కూడా పడుతుందని తప్పనిసరిగా ఈ సమస్య అందరికీ తీర్చి. ఉచిత కరెంట్ అందరికీ వచ్చేలా చేయడం జరుగుతుందని ఆయన వివరించారు .10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి లక్ష రూపాయల రుణమాఫీకి దఫాలుగా మాఫీ చేస్తూ వాటికి మళ్లీ మిత్తి చక్రవడ్డీ వేసి యధావధిగా లక్ష రూపాయల రుణాన్ని రైతుల ముందు ఉంచడం చాలామంది రైతులు ఆత్మహత్యలకు కూడా అప్పటి ప్రభుత్వం కారణమైందని ఆయన ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలు ఈనెల 18న మాఫీ అవుతాయని మిగతా లక్ష నుంచి రెండు లక్షల వరకు ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నెల ముందు నేర వేస్తున్నారని ఆయన అన్నారు. దీనివల్ల రైతుల కన్నుల్లో ఆనంద భాష్యాలు కనిపిస్తాయని రైతు ఆనందమే రాష్ట్రానికి పండుగని ఆయన అన్నారు. 31 వేలకోట్ల రూపాయలతో ప్రభుత్వం భారాన్ని మోసిన రైతులకు ఇచ్చిన మాట కోసం రైతులు ఆనందంకోసం రుణమాఫీ చేస్తున్నదని ఇప్పటికైనా బి ఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శల మాని అవసరం ఉంటే ప్రజాక్షేమం కోసం సలహాలుఇవ్వాలని ఆయన కోరారు.

# దుబ్బాక రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

## నేటి నుండి లక్షలోపు రుణాలు మాఫీ ప్రారంభం

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక రైతు వేదిక లోరుణ మాఫీ సంబరాలు జరుగుతాయని వ్యసాయ అదికారులు తెలిపారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి చే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము అవుతోందని వ్యవసాయ అధికారులు బుధవారం రోజున తెలిపారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారనీ అన్నారు. రైతు వేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు బ్యాంకు ప్రతినిధులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారన్నారు. రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# రేబర్తి పెద్దమ్మ ఆలయంలో చోరీ



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ని పెద్దమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ముదిరాజ్ కుల పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం పెద్దమ్మ విగ్రహానికి ఉన్న మూడు గ్రాముల బంగారు పూస్తే, ము, తులం వెండి మట్టెలు చోరీకి గురైనట్లు ముదిరాజ్ కుల పెద్దలు తెలిపారు. ఈ సంఘటనపై ముదిరాజ్ కుల పెద్దలు బుధవారం ఉదయం స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వడంతో చేర్యాల సిఐ ఎల్ శ్రీను మద్దూర్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ గ్రామంలోని ఆలయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పెద్దమ్మ ఆలయంలో చోరీకి పాల్పడ్డ దుండగులను అతి త్వరలో పట్టుకొని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఏఎస్ఐ జగదీశ్వర్ కానిస్టేబుల్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు బుధవారం మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు.. పెద్ద శంకరంపేటలో భాజా భజంత్రీలతో లాల్ సాబ్.. చాన్ సాబ్.. దూద్ పీర్.. మౌలాలి గుంటం.. పీర్లను పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు.. అనంతరం పాత గ్రామపంచాయతీ వద్ద పేర్లను ఉంచి అధిక సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.. ప్రజలు పేర్లకు ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు...



# ఘనంగా వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలంలో ని చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలిసిన ఈ తిరుమల స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని శ్రీ భూదేవి శ్రీదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అర్చకులు అరుణ్ శర్మ, వెంకట్ రామ్మోహన శర్మ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. కళ్యాణం కు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాధన వితరణ చేశారు. స్వామి వారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలకు లోటు లేకుండా చూడాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, డైరెక్టర్ బాజ రామచంద్రం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పెట ముత్యంరెడ్డి, చట్లపల్లి ఎల్ల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# సిజన్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## : డాక్టర్ సలావుద్దిన్ అస్మా క్లినిక్ హెల్త్ సెంటర్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిజన్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సలావుద్దీన్ అస్మా క్లినిక్ హెల్త్ సెంటర్ సిరూర్ సూచించారు ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అదేవిధంగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేయవలసినవి జాగ్రత్తలు సూచించారు దోమలు కుట్టకుండా ఉండేందుకు నిండుగా చేతులపై దుస్తులు ధరించాలి దోమల నివారణకు మందులు వాడాలి దోమలు ఇంటిలోనికి రాకుండా తలుపులు మరియు కిటికీలు వైర్ మెష్ ను అమర్చాలని డాక్టర్ సలవుద్దీన్ సూచించారు



# విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన సర్పంచుల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన సర్పంచుల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ మండలంలోని మహ్మధాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్ సోమవారం నాడు విద్యార్థులకు తన సొంత డబ్బుతో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు సంగమేశ్వర్ పాటిల్ కు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యదుల్, అంగన్వాడీ టీచర్, సంగీత, మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య, అంజి, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి హరీష్ రావు ఘనంగా సన్మానించిన పి ఏ సి చైర్మన్ బుచ్చిరెడ్డి

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : రామ చంద్రపురం పట్టణంలోని కార్పొరేటర్ సింధు ఆదర్శ నివాసంలో కార్యకర్తల మీటింగ్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ను ఘనంగా సన్మానించిన పి ఏసి చైర్మన్ బుచ్చిరెడ్డి



## బి. టెక్ ఓరియంటేషన్‌తో కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించిన కెఎల్‌హెచ్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని తమ క్యాంపస్లలో తమ కొత్త బ్యాచ్ విద్యార్థుల కోసం విస్తృతమైన బి. టెక్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్తో 2024-2025 విద్యా సంవత్సరాన్ని కెఎల్ హెచ్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ సగర్వంగా ప్రారంభించింది. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం విద్యా సంవత్సరంలో తమ ప్రయాణం ప్రారంభించటానికి అతి ముఖ్యమైన అడుగుగా నిలిచింది, ఈ కార్యక్రమం కెఎల్ హెచ్ అజీజ్ నగర్ మరియు కెఎల్ హెచ్ బాచుపల్లి .ఓరియంటేషన్ సమయంలో, విద్యార్థులు పాఠ్యాంశాల విధానం , కోర్సు వివరాలు మరియు విద్యాపరమైన అంచనాల గురించి సమగ్ర విషయాలను తెలుసుకున్నారు. ప్రోగ్రామ్లో ఇంటరాక్టివ్ సెషన్లు ఉన్నాయి, ఇక్కడ విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులతో సమావేశమయ్యారు, క్యాంపస్ సౌకర్యాలను అన్వేషించారు, వివిధ క్లబ్లు మరియు కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు మరియు విశ్వవిద్యాలయ విధానాల పట్ల అవగాహన పెంచుకున్నారు . విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెందడానికి మరియు తమ కెరీర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన అన్ని సాధనాలు మరియు కనెక్షన్లను కలిగి ఉండేలా ఈ సమగ్ర పరిచయ కార్యక్రమం రూపొందించబడింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎ రామకృష్ణ, డాక్టర్ ఎల్ కోటేశ్వరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె సుబ్బారావు సహా యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు. సిమెన్స్ ఈడిఏ ఇండియాలో సీనియర్ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ ప్రగతి ఠాకూర్ మరియు హైదరాబాద్లోని జెపి మోర్గాన్ చేజ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మురళ సాయి సందీప్ ప్రత్యేక అతిథులు గా హాజరై, హాజరైన వారికి విలువైన సలహాలు మరియు స్ఫూర్తిని అందించారు. కెఎల్ హెచ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ హైదరాబాద్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ మరియు సైబర్సెక్యూరిటీలలో అధునాతన కోర్సులతో భవిష్యత్ సవాళ్లు మరియు అవకాశాల కోసం తన విద్యార్థులను సన్నద్ధం చేయడానికి కట్టుబడి ఉంది. బయోటెక్నాలజీ , ఫార్మసీ మరియు కంప్యూటర్ సైన్స్/ఏఐ . డిఎస్ /సిఎస్ , ఐటి వంటి రంగాలలో దీని సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లెర్నింగ్ అనుభవాన్ని మరింత విస్తరింపజేసి, విద్యార్థులను విశేషమైన విజయాలు సాధించేలా చేస్తుంది. వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ మాట్లాడుతూ, మా లక్ష్యం కేవలం విద్యను అందించటం మాత్రమే కాకుండా, ఆవిష్కరణలు మరియు స్ఫూర్తినిచ్చే నాయకులుగా మా విద్యార్థులను తీర్చిదిద్దడం. మేము ఈ విద్యా సంవత్సరం ప్రారంభించిన వేళ, మా విద్యార్థులకు మేధోపరంగా సవాలు చేసే పాఠ్యాంశాలను మరియు వారి వ్యక్తిగత వృద్ధికి తోడ్పడే క్యాంపస్ వాతావరణాన్ని పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. మా విద్యార్థులు తమ మొదటి ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, జీవితకాలం నేర్చుకుని నడిపించడం కోసం సిద్ధమయ్యేలా వారిని తీర్చిదిద్దటం కోసం అనువైన వాతావరణాన్ని సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు.

## జంగ్లీ మ్యూజిక్‌లో చియాన్ విక్రమ్ 'తంగలాన్' నుంచి మనకి మనకి' పాట,





హైదరాబాద్, మేజర్ న్యూస్: టైమ్స్ మ్యూజిక్ లో ఒక విభాగమైన జంగ్లీ మ్యూజిక్ జూలై 17న చియాన్ విక్రమ్ అభిమానులకు ఓ అప్డేట్ అందించనుంది. చియాన్ విక్రమ్ నటించిన తంగళాన్ మీద ఇప్పటికే భారీ హైప్ ఏర్పడింది. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తాజాగా ఆయన సంగీత సారథ్యంలో తంగళాన్ కోసం సృష్టించిన ఫస్ట్ సింగిల్ మనకి మనకి నేడు విడుదల కాబోతోంది. ఈ పాటకి భాస్కర్ భట్ల సాహిత్యం అందించగా.. సిందూరి విశాల్ ఆలపించారు. స్టూడియో గ్రీన్, నీలం ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించిన తంగళన్ చిత్రానికి పా. రంజిత్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో చియాన్ విక్రమ్ మరోసారి తన నట విశ్వరూపాన్ని చూపించ బోతోన్నారు. ఈ చిత్రాన్ని త్వరలో తమిళం,తెలుగు ,మలయాళం, కన్నడ,హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. చియాన్ విక్రమ్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ ..ఈ చిత్రంలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉంది. జి వి ప్రకాష్ కుమార్ సంగీతం అద్భుతంగా ఉండబోతోందని అన్నారు. జీవీ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ చిత్రం కోసం పని చేయడం సంతోషంగా ఉంది. ఇదొక అద్భుతమైన ప్రయాణం, ప్రతి పాటతో కథను, సినిమాను మెరుగు పరచడా నికి ప్రయత్నించాం. ప్రతి ఒక్కరూ 'మనకి మనకి' సాంగ్ ను వింటూ ఆనందించండి అని అన్నారు. పా. రంజిత్ మాట్లాడుతూ.. తంగళాన్ నా మనసు కు దగ్గరైన సినిమా. జి వి ప్రకాష్ కుమార్ సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. మనకి మనకి పాటతో మ్యూజిక్ల ప్రమోషన్స్ ప్రారంభించడం ఆనందంగా ఉంది అని అన్నారు. టైమ్స్ మ్యూజిక్,జంగ్లీ మ్యూజిక్ సీఈఓ మందార్ ఠాకూర్ మాట్లాడుతూ.. చియాన్ విక్రమ్ నటించిన 'తంగళాన్' సంగీతాన్ని మేం విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఇది భారతీయ చలనచిత్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. జి వి ప్రకాష్ కుమార్ సంగీతం, పాటలు అసాధారణంగా ఉంటాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా రాసూరి చంద్రమోహన్ సాగర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా రాసూరి చంద్రమోహన్ సాగర్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాసూరి చంద్రమోహన్ సాగర్ నూ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, ముఖ్య సలహాదారులు ఆర్.బి అంజనేయులు సాగర్, గ్రేటర్ సగర సంఘం నాయకులు మరియు మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర సాగర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన చంద్రమోహన్ సాగర్ ని జగద్గిరిగుట్ట సగర సంఘం, సగర మహిళా సంఘం, సగర యువజన సంఘం వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

### అమ్మవారికి 100 బోనాలు సమర్పించడానికి అనుమతి నిర్ధారించని పోలీసు శాఖ - లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; లష్కర్ జిల్లా సాధనకై 100 బోనాలను అమ్మవారికి సమర్పిస్తామని మొక్కుకున్నామని అందుకు గాను సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆషాడ బోనాల పండుగ రోజున అమ్మవారికి సమర్పించడానికి పోలీసు శాఖ నుండి అనుమతి కానీ, ఆమోదం కాని ఇంకా లభించలేదని అది పరిశీలనలోనే ఉందని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో.... సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డు లోని బాటా నుండి శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి సమర్పించే 100 బోనాల ఏర్పాటుకు సమయం పడుతుందని, అందుకు సన్నాహాలు చేసేందుకు వీలుగా అనుమతిని వెంటనే జారీ చేయాలని పోలీసు శాఖను అభ్యర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ జిల్లా సాధనకై, ప్రతిఒక్కరూ శాంతియుతంగా, సుఖసంతోషాలతో జీవించేందుకు ప్రతి ఇంటి నుంచి, ప్రతి సంఘం నుంచి బోనాన్ని అమ్మవారికి సమర్పించాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు, అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ కోరారు.

## భూదాన యజ్ఞ బోర్డు పునరుద్ధరణకు

# ప్రభుత్వం కృషి చేస్తుంది

**మొదటి పేజి తరువాయి :**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నా రెడ్డి అన్నారు. భూదాన ఉద్యమం, తెలంగాణ సాయుధపోరాటం, ఉద్యమ అమరవీ రుల చరిత్రను పాఠ్యాంశాలలో పొందుపర్చడం, ట్యాంక్ బండ్ పై లేదా ఇతర ముఖ్యమైన ప్రాంతంలో అమరవీరుల విగ్రహాలను ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన హామీ ఇచ్చారు. ఇందు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. భూదాన ఉద్యమానికి బీజం వేసిన భూదాన్ (వెదిరె) రామచంద్రరెడ్డి 119వ జయంతి సభ బుధవారం బషీర్ బాగ్ లోని దేశోద్ధారకభవన్ లో జరిగింది. భూదాన (వెదిరె) రామచంద్ర రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ డాక్టర్ వెదిరె ప్రభోద్ చంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ చిన్నా రెడ్డి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఎ.నరసింహా రెడ్డి, తెలంగాణ భాషా, సాంస్కృతిక మండలి ఛైర్మన్ డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి, ఆలిండియా సర్వసేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి, అఖిల భారత సర్వసేవ సంఘ్ జాతీయ అధ్యక్షులు వెదిరె అరవింద్ రెడ్డి, కార్యదర్శి ఎ.రవీంద్రాచారి, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ టి.కృష్ణా గౌడ్, అతిథులుగా అమరవీరుల వారసులు భీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లు కరుణ, ఆరుట్ల శ్రీకాంత్, చిట్యాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నా రెడ్డి మాట్లాడుతూ... మహోన్నత లక్షంతో ఏర్పాటు చేసిన భూదాన యజ్ఞ బోర్డును పునర్ నిర్మించడం వల్ల ఎంతో మంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజాసేవే లక్షంగా పనిచేసిన తెలంగాణ సాయుధ పోరాటం, భూదాన ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ వీరుల కుటుంబాలకు చెందిన వారసులు తమ ప్రజా సేవను కొనసాగించేందుకు రాజకీయాల్లోకి రావాలని, తద్వారా ప్రజలకు మరిం త సేవ చేయడంతో పాటు నీతి, నిజాయితీ, విలు వలతో కూడిన రాజకీయాలను ప్రోత్సహించవచ్చని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చొరవ తీసుకుని నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల్లో బెల్టు షాప్ లను తొలగింపజేయడం అభినందనీయని చిన్నా రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బెల్టు షాప్ నిర్మూలనకు మహిళలు ఉద్యమించాలని, తద్వారా ఆ వ్యాపారం చేసే వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించి వాటిపై తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. రామచంద్రరెడ్డి కుటుంబ సభ్యులు, వేదిరే అరవింద రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ప్రయోజనకరంగా ఉంటుందని, ఆలోచించుకొని పార్టీలో చేరాలని ఆయన ఆహ్వానించారు. మహాదేవ్ విద్రోహి మాట్లాడుతూ .. అన్యాక్రాంతమవుతున్న భూదాన భూములను పరిరక్షించి భూదాన్ యజ్ఞ బోర్డుకు అప్పగించాలని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం భూదాన భూములను అర్హులైన పేదలకు, రైతులకు పంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడుతూ ... భూదాన ఉద్యమం అప్పటి దేశ రాజకీయాల పరిస్థితిని మార్చివేసిందన్నారు. భూదాన ఉద్యమ స్ఫూర్తితో అమరుల వారసులు కూడా ముందుకు సాగాలని కోరారు. ఇంకా మిగిలి ఉన్న భూదాన భూములను పేదలకు పంచేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ ఎ.నరసింహారెడ్డి మాట్లాడుతూ.. భూదాన రామ చంద్రా రెడ్డి లాంటి వారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రగతిశీల ఆలోచనలు చేశారన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం వచ్చిన అనేక భూచట్టాలలో లోపాలు లేవని, వాటిని పటిష్టంగా అమలు చేయించుకో వాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు.

## జిఆర్‌ఎం ఓవర్సీస్ లిమిటెడ్ 10ఎక్స్ గులిస్తాన్ కాచిఘని మస్టర్డ్ ఆయిల్‌ను విడుదల చేసింది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ భారతీయ బాస్మతి బియ్యం ఎగుమతిదారులలో ఒకటైన జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ మరియు భారతదేశంలోని ప్రముఖ ఆహార ఉత్పత్తుల సంస్థ దాని 10 బ్రాండ్ పోర్ట్ఫోలియో క్రింద గులిస్తాన్ కచిఘని మస్టర్డ్ ఆయిల్ని ప్రారంభించింది. 1లీటర్ సీసాలు మరియు 5 లీటర్ల జాడిలో వచ్చే ఆవాల నూనె ప్యాక్ దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుంది. గులిస్తాన్కచిఘని మస్టర్డ్ ఆయిల్ను ప్రారంభించడం జి .అర్.ఎం ఓవర్సీస్ లక్ష్యంలో ఒక భాగం గానే అని సంస్థ ప్రతినిధులు పేర్కొ న్నారు . దాని అనుబంధ సంస్థ జిఆర్ఎం ఫుడ్క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాండెడ్ మస్టర్డ్ ఆయిల్ రిటైల్ మార్కెట్ వచ్చే ఐదేళ్లలో 11% వద్ద వృద్ధి చెందుతు ందని అంచనా. భారతదేశంలో ఆవనూనెకు డిమాండ్ను పెంచే ముఖ్య కారకాలు వాటి అనుబంధ ఆరోగ్య ప్రయోజనాల కోసం శుద్ధి చేయని నూనెల వైపు మారడం, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల నుండి డిమాండ్ను బలంగా పెంచ డానికి దారితీసింది.లాంచ్పై వ్యాఖ్యానిస్తూ, జిఆర్ఎం ఓవర్సీస్ చైర్మన్ అతుల్ గార్గ్ మాట్లాడుతూ, దేశీయ మార్కెట్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్యాకేజ్డ్ ఫుడ్ పరిశ్రమలో మా స్థానాన్ని మరింత బలోపేతం చేసే గులిస్తాన్ కచిఘని మస్టర్డ్ ఆయిల్ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు.

# ధైర్యానికి మారుపేరు తుర్రేబాజ్ ఖాన్

● తుర్రేబాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బ్రిటిష్, నిజాం సైన్యాలకు వ్యతిరేకంగా 1857 జూలై 17న తుర్రె బాజ్ ఖాన్ నాయకత్వన హైదరాబాద్ బ్రిటిష్ రెసిడెన్సి పై దాడి చేయడం జరిగింది .ఈ దాడిలో ఆనాటి తొలి స్వతంత్ర సమరయోధుడు తుర్రె బాజ్ ఖాన్ తోసహా అనేకమంది అమరత్వం పొందారు. వారిని స్మరించుకుంటూ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ మరియు భారత జాతీయ ఉద్యమం ఆధ్వర్యంలో బుధవారం కోఠి లోని మొదటి స్వాతంత్ర సమరయోధుల స్మారకార్థం నిర్మించిన స్థూపం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ... బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా భారతీయ సైనికులు ఆంగ్లేయులపై తిరుగుబాట్లు చేశారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం, ఆంగ్లేయులతో సైనిక సహకార ఒప్పందాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనితో ఆంగ్లేయుల ఆధిపత్యం నిజాం సైన్యంలో పెరిగింది. దీన్ని వ్యతిరేకిస్తూ మౌల్వి అల్లావుద్దీన్ ,తుర్రే బాజ్ ఖాన్ నాయకత్వంలో బ్రిటిష్ రెసిడెన్సి పై 500 మంది సైన్యంతో దాడి చేశారు. ఎటువంటి ఆయుధ సంపత్తి లేకున్నా ధైర్యంతో , సాహసం తో జరిపిన దాడిలో నిజాం ,బ్రిటిష్ కోట ద్వారాలను ధ్వంసం చేశారు. ఊహించని బ్రిటిష్ సైన్యం ఈ దాడిని తిప్పికొట్టేందుకు తన సైనిక బలగంతో మూకుమ్మడిగా దాడి చేసి 32 మందిని హత్య చేయడం జరిగింది. అదేవిధంగా అనేక మందిని బందీలుగా పట్టుకున్నారు. తుర్రె బాజ్ ఖాన్ నాయకత్వాన జరిగిన ఈ దాడి మొత్తం నిజాం సైన్యం లో తిరుగుబాటుదారులకు, స్వాతంత్రం కోసం పోరాటం చేయాలనుకున్న ప్రజలకు ఒక ఉత్తేజాన్ని పోరాట స్ఫూర్తిని రగిలించింది. ఇలాంటి వీరోచిత పోరాటయోధుని విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వ్యక్తుల మధ్యన గొడవలు జరిగినప్పుడు నీవేమైన తురుమ్ ఖాన్ వా అని ప్రజలు మాట్లాడుకోవడం మనం గమనిస్తూ ఉన్నాం. ఈ విధంగా ధైర్యానికి మారుపేరుగా నిలిచిన ఖాన్ ప్రజలలో జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాడనీ చెప్పారు. భారత జాతీయ ఉద్యమ కన్వీనర్. మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... హైదరాబాద్ సంస్థానంలో మొట్టమొదటిసారిగా స్వాతంత్ర పోరాట ఆకాంక్షను రగిలించిన యోధుడు తుర్రె బాజ్ ఖాన్ అని కొనియాడారు. హైదరాబాదులో పుట్టి పెరిగిన తుర్రే భాజ్ ఖాన్ కు చరిత్రలో చాలా అన్యాయం జరిగిందని దాన్ని గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆయన త్యాగాన్ని పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేయాలంటే పాఠ్యపుస్తకాలలో చరిత్రగా పెట్టాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్, నిజాం లకు వ్యతిరేకంగా సాగిన సైనిక పోరాటంలో అల్లావుద్దీన్ జీవితాంతం కఠిన కారాకార శిక్ష అనుభవించి జైల్లోనే వీరమరణం పొందాడు. బ్రిటిష్ రెసిడెన్సీ పై దాడి అనంతరం పట్టుబడి తప్పించుకుని పోయిన తుర్రే భాజ్ ఖాన్ ఆచూకీ కోసం ఆనాటి నిజాం ప్రభుత్వం ఐదువేల రూపాయల నజరానా ప్రకటించడంతో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో తూప్రాన్ లో ఆయనను చుట్టుముట్టి అత్యంత దారుణంగా కాల్చి చంపారు. ఆయన శవాన్ని సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ దగ్గర చెట్టుకు బహిరంగంగా వేలాడదీసి భవిష్యత్తులో ప్రజలు సంస్థానాలపై తిరుగుబాటు చేస్తే మీకు ఇలాంటి శిక్షలు పడతాయని ఒక భయకంపితమైన వాతావరణాన్ని సృష్టించారు. వేలాది మంది సైనిక బలగాలు ఉన్న ఆంగ్లేయులతో గెలువము అని తెలిసి కూడా బ్రిటిష్ పైన ఒక తిరుగుబాటు జెండా ఎగురవేసి వారికి నిద్ర పట్టకుండా చేసిన నాయకుడు ఖాన్ అని అన్నారు. చిన్న చిన్న విషయాలకి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి యువతరం తుర్రె బాజ్ ఖాన్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఎలాంటి సవాళ్ల అయినా అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ. టీ నరసింహ, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ కలవేణి శంకర్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బి.వెంకటేశం,నెర్లకంటి శ్రీకాంత్ ,మామిడి చెట్ల వెంకటస్వామి ,కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్, ,చెట్టు కింది శ్రీనివాస్, గ్యార నరేష్,కిషన్ లక్ష్మి,నజీబ్, జంగయ్య,అఖిల్ కళ్యాణ్,గణేష్, కాశయ్య , అంజయ్య, అనిల్ ,నర్సింగ్ రావు, పాండు ,భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు .

## సుజుకి ఇనిషియేటివ్ నెక్స్ట్ భారత్ వెంచర్స్‌తో టీ-హబ్ భాగస్వామ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇన్నోవేషన్ను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటైన టీ -హబ్, సుజీకి ఇనిషియేటివ్ నెక్ష్ట భారత్ వెంచర్స్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా టీ- హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ,నెక్ష్ట భారత్ వెంచర్స్ ఏ సుజికీ ఇనిషియేటివ్తో మా భాగస్వామ్యం ద్వారా సాంకేతికత, డిజైన్ యొక్క సినర్జిస్టిక్ కలయికను ప్రభావితం చేస్తూ భారతదేశంలో విస్తృఎత సవాళ్లను పరిష్కరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ భాగస్వామ్యం టీ హబ్ నెక్ష్ట భారత్ వెంచర్స్ నుంచి మార్గదర్శకత్వం మార్గదర్శకత్వంతో స్వదేశీ టెక్నాలజీ స్టార్టప్లను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా స్కేల్ చేయడానికి భారతీయ పారిశ్రామికవేత్తలకు శక్తినిస్తుందని తెలిపారు. నెక్ష్ట భారత్ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ విపుల్ నాథ్ జిందాల్,సుజుకి మోటార్ కార్పొరేషన్ నుండి రోనిత్ కుమార్, ప్రత్యూష తమ్మినేని, నెక్ష్ట భారత్ వెంచర్స్ నుండి సచిన్ అహూజా సమక్షం లో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. టి-హబ్ నుంచి సుజిత్ జాగీఆర్థర్,అవినాష్ కేదారి, టి-హబ్లో ఇన్నోవేషన్ కన్సల్టెంట్ సుశోవన్ ఛటర్జీ హాజరయ్యారు. నెక్ష్ట భారత్ వెంచర్స్ సిఈఓ ,మేనేజింగ్ డైరెక్టర్ విపుల్ నాథ్ జిందాల్ ఇలా వ్యాఖ్యానించారు, మేము లోతైన కమ్యూనిటీ- ఆధారితమైన ఇంపాక్ట్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఎకోసిస్టమ్ను పెంపొందించడానికి ఈ ప్రయాణాన్ని ప్రారంభి ంచామని తెలిపారు. పర్యావరణ వ్యవస్థ లోని వాటాదా



రులతో సన్నిహితంగా సహకరిం చడం, సమ్మేళన సినర్జీలను నిర్మించడం మా దీర్ఘకాలిక ఆశయమన్నారు. టి-హబ్తో మా భాగస్వామ్యం టీ-హబ్ నెక్ష్ట భారత్ పర్యావరణ వ్యవస్థలకు యాక్సెస్తో ఇంపాక్ట్ ఎంటర్ప్రెన్యూర్ లను శక్తివంతం చేస్తుంది ఔత్సాహికలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సహకారం టీ -హబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభావవంత మైన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి, సాధికారతకు అందించేందుకు మద్దతు ఇవ్వనుంది. ఈ నెక్ష్ట భారత్ వెంచర్స్ అనేది సుజుకి మోటార్ కార్పొరేషన్ నుంచి గ్రామీణ భారతదేశానికి అభివృఎద్ధి కోసం ఏర్పాటు చేయబడింది.గ్రామీణ ప్రాంతాల్లో విస్తృఎతమైన నెట్వర్క్ను సృఎష్టించేందుకు టీ -హబ్ కి తోడుగా నెక్ష్ట భారత్ వెంచర్స్ కీలకపాత్ర పోషించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా,టీ - హబ్ దాని నైపుణ్యం,నెట్వర్క్ను నెక్ష్ట భారత్ వెంచర్స్ పరిధిని దాని ప్రభావాన్ని జాయింట్ ఈవెంట్లు, వరాప్ లు,మెంటర్షిప్ తో గ్రామీణ ప్రోగ్రామ్ లను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా నాయకత్వ నైపుణ్యాల తో పారిశ్రామిక వేత్తలను సన్నద్ధం చేయడం, మరింత సమగ్రమైన ఆవిష్కరణ, భారతదేశంలోని గ్రామీణ అనధికారిక రంగాలపై ప్రభావం చూపడానికి కట్టుబడి ఉంది. ప్రారంభ దశలో ఉన్న ఔత్సాహికుల కోసం 4-నెలల ఇమ్మర్సివ్ నెక్ష్ట భారత్ రెసిడెన్సీ ప్రోగ్రామ్ను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ అప్లికేషన్లు జూలై 31, 2024 వరకు స్వీకరిస్తారు. ఈ ప్రోగ్రామ్ అక్టోబర్ 14, 2024 నుంచి ప్రారంభమవుతుంది. వాట్సాప్ ద్వారా అప్లికేషన్ ప్రాసెస్, వేగంగా రెండు వారాల సమీక్ష వ్యవధితో విస్తృఎత భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమం పరిశ్రమ ప్రముఖులచే విస్తృఎతమైన మెంటర్షిప్ సెషన్లను కలిగి ఉంది. ఎంచుకున్న స్టార్టప్ల కోసం రూ .1 కోటి నుండి 5 కోట్ల వరకు ఈక్విటీ పెట్టుబడులను అందిస్తుంది.

## బాల మయూరాల నాట్యం అదుర్స్



శ్రీ మయూరి సంస్థ ఆధ్వర్యంలోరవీంద్ర భారతి లో గురూపూజోత్సవం నిర్వహించారు.డైరెక్టర్ రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది. డాక్టర్ వకుళా భరణం క్రి ష్ణ మోహన్ రావు బీసీ కమీషన్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నస్రీన్ ఖాన్ ఎస్పీ భారతి రాందాస్ రాగిణి తదితరులు అతిథులుగా హాజరయ్యారు.నందిత రాజనాల ను సత్కరించారు.బాలల నాట్యాలు అలరించాయి

**:ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్**



సరూర్ నగర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి ,సెక్టర్ 3 ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, శ్రీనాథ్, రాజు నరేందర్ లు... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## హిందూ ముస్లింల సామరస్యానికి ప్రతీక మొహర్రం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు బుధవారం హిమాయత్ నగర్ డివిజన్లోని పలు దర్గాలను, మసీదులను సందర్శించారు. ఓల్డ్ కమలా బస్తీలోని ముస్లిం సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్పొరేటర్ దంపతులు హాజరై తమ భక్తిని, విశ్వాసాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ,ముస్లింల సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ అన్నారు. అమర వీరులను స్మరించుకునే దినోత్సవంగా ఈ పవిత్ర దినాన్ని భావిస్తారని అన్నారు. నిజాం పాలించిన ప్రాంతాల్లో ఈ పండుగను అన్ని వర్గాల వారు భక్తితో జరుపుకుంటారని అన్నారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాన్ని మొహర్రంగా కీర్తిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మొహర్రం పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాకీ, హుస్సేన్ ,సాయి ,అశ్విన్, సంతోష్ ,అర్బాజ్ ,అమీర్ ,ఎజాజ్ ,ఫర్హాన్, అభిబ్ ఉమర్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బొర్రా గ్యానేశ్వర్ ముదిరాజ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు మరియు ఖైరతాబాద్ ముదిరాజ్ సంగం యువజన నాయకులు రాజశేఖర్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్.

**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా...

బెజ్జంకి,సూర్యన్యూస్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పనిచేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న కేడీసీసీ నూతన బ్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ వ్యవసాయ సహకార





సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్,షాపింగ్ కాంప్లెక్స్,మినీకన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడంతో పాటు నూతన బ్యాంకు నిర్మాణం చేపట్టడం అభినందనీయం అన్నారు.రైతుల అభివృద్ధికి మెరుగైన సేవలు అందిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం పనిచేయాలని పేర్కొన్నారు.అంతకుముందు ఎమ్మెల్యే కవ్వంపల్లి కి పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు,పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,పిఏసిఎస్ సీఈఓ వాసు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం..

కొమురవెల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా కొత్త పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. నూతనంగా మండలం ఏర్పాటు అయినా అయినా తర్వాత కొత్తగా నిర్మించిన ఈ పోలీస్ స్టేషన్లో ఇవాళ ఎస్సై రాజు గౌడ్ ప్రత్యేక పూజల నిర్వహించిన అనంతరం తన సీట్లో కూర్చున్నారు. 2016 నుంచి ఇక్కడి పోలీసు స్టేషన్ను ఆలయ అతిథి గృహంలోఇప్పటి వరకు కొనసాగించారు .నూతన పోలీస్ స్టేషన్ కోసం ప్రభుత్వం రూ. కోటితో కొత్తగా స్టేషన్ ను నిర్మించింది. ఇవాళ మంచి రోజు కావడంతో స్టేషన్ ను ప్రారంభించి, స్వీట్లు పంచారు.



# మహిళా కమిషన్ చైర్మన్‌కు ఓరుగంటి అభినందనలు

బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నేరెళ్ళ శారధను హైదరాబాద్ యందు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపినట్టు రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో మహిళల హక్కులు,రక్షణకు ప్రాధాన్యత కల్పించాలని కోరినట్లు ఓరుగంటి ఆనంద్ తెలిపారు.



# తూప్రాన్ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు ఒకరిపై ఒకరి దాడి

## సీనియర్ ,జూనియర్ మధ్య ఒకరిపై ఒకరు విద్యార్థులు దాడి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధి అల్లాపూర్ టోల్గేట్ సమీపంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులపై దాడి చేసిన రెండవ సంవత్సరం విద్యార్థులు.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గదిలో విద్యార్థులను బంధించి బకెట్లు పెట్టెలతో దాడి. సీనియర్ల దాడిలో గాయపడిన ముగ్గురు విద్యార్థులు. కడుపులో తీవ్ర గాయాలు కావడంతో తూప్రాన్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాకేష్



అనే విద్యార్థి. దాడికి పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు,

# భక్తి శ్రద్ధలతో పీర్ల పండుగ



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: మండలలోని పెద్దకోడూర్ గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం మొహరం పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామ వీధుల గుండా పీర్ల శోభయాత్ర దప్పు వాయిద్యాలు..ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. పీర్లను చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి పూలు,దట్టీలు సమర్పించారు. హిందువులు,ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట దప్పు చప్పులతో అసైదులా హారతి అంటూ ఆడి పాడారు. తెల్లవారు జామున మొహరం పండుగలో భాగంగా పీర్ల సవారితో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారి పొడవునా నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

# భక్తి శ్రద్ధలతో మొహరం





రేగోడుసూర్య– మేజర్ న్యూస్ : భక్తి శ్రద్ధలతో మొహరం పండుగను కులమతాలకు అతీతంగా మండల కేంద్రమైన రేగోడ్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బిబీ ఫాతిమా, మౌలాలి, హుస్సేన్ బాష, ఇమామే ఖాసిమ్, నల్సాబ్, తదితర పీర్ల సవారీలు, అసైదుల్లా ఆటపాటలు, బాజాభజంత్రీలతో పురవీధుల్లో భక్తుల పూజలందుకొంటు శోభాయమానంగా పీర్ల సవారీలు కొనసాగాయి. భక్తులు పీర్ల కు పూలు, దట్టీలు, ఓడి బియ్యం కుడుకలు, కందూర్ లతో మొక్కులు చెల్లించుకొనివేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మజీద్ ల నిర్వాహకులు, భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పన్యాల వెంకటరెడ్డి 37వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి బర్త్డే సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, అమర సేనా రెడ్డి,పంజా మహేందర్, నసీరుద్దీన్, సామల మహేష్, మావురం రాజు,రెడ్డి శెట్టి రవీందర్, రాజిరెడ్డి,తీగల రాజేందర్ గౌడ్, భూమాగౌడ్, నగేష్,ప్రశాంత్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు